
సీరియల్ కథ

# వసంతం వచ్చింది!!



★

* రచన : "శ్రీ కేశ్" *

(గతసంచిక తరువాయి)

'వసంత్ ! నేను జ్ఞప్తికుంటానా ?....' గడ్డి పరకలు త్రుంచుతూ బేలగా మొఖం పెట్టి అడిగింది పల్లవి.

'ఏమిటా బేలతనం ! నిన్ను ప్రేమిస్తున్నాను అని సూటిగా, ఖచ్చితంగా చెప్పిననాడు ఎటు వెళ్ళింది ? నిన్ను విడిచి వెళ్ళను. ఇక్కడే నీ చెంతనే....నీ ఒడిలోన.... ఇలా....' అంటూ ఆమె ఒడిలో వాలాడు వసంత్.

'ఇంత మంచి అవకాశాన్ని జారవిడుచుకుంటారా.... నీవు వెళ్ళాలి. రేపే నీ ప్రయాణం కదూ ?'

'అవును.'

'వసంత్ ! నీతో గడిపిన ఈ పది-పదిహేను రోజులు పది క్షణాల్లా గడిచి వెళ్ళాయి. ఇక ఎలా ఒంటరిగా ఎంత కాలం వుండాలో....' శూన్యంలోకి చూస్తూ బాధగా అంది పల్లవి.

'అయితే, ఇది ప్రేమ లక్షణమే ! చిలిపిగా మోమును వంచుచూ అన్నాడు వసంత్.

'నీ కెలా తెలుసు ?'

'మా ప్రెండ్ చెపుతాడులే - ఇంకా నీలో కరిగిపోవాలి అని. నీ ఒడిలో వొరిగి మధురంగా నిదురోవాలని....ఇవి అన్నీ ప్రేమకు చిహ్నాలట !'

'అయితే, మీరు ఇవన్నీ మీ ఫ్రెండ్‌కు చెబుతున్నారా ఏమి ?'

'అవును.'

'ఐతే, మీతో నేను మాట్లాడను.' అంటూ మూతి ముడిచింది పల్లవి.

'డియర్ !' అంటూ దగ్గరికి తీసుకొని 'ఇవ్వాళ ఆఖరు మనం కలవడం. మళ్ళీ ఎన్నడో....బీచ్‌కి రమ్మని ఇలా ఎడ ముఖం, పెడ ముఖం పెడితే ఎలా ?....' అంటూ నుదుటిపై సుతారంగా ముద్దు పెట్టుకున్నాడు వసంత్.

'రేపే వెళ్తారా ?'

'అవును.'

'ఏమిటో అవుతుంది వసంత్ ! నీవు దూరం అవుతున్నావేమో అని బాధ అనిపిస్తుంది.' దిగులుగా ముఖం పెట్టింది పల్లవి.

'ఛీ పిచ్చిపిల్లా, ఏమిటి యిది? నేను ఎప్పుడూ ఉత్తరాలు వ్రాస్తా కదా.... నీవు ఒంటరివెలా అవుతావు? నీకు జంటగా, తుంటరి ఆలోచనలను లేపుటకు - ఇదుగో నా జ్ఞాపకార్థం....' అంటూ ప్యాకెట్‌లోంచి తీసిన ఒక చిన్న గొలుసు ఆమె మెడలో వేశాడు వసంత్.

'మిమ్మల్ని ఆనాడు - నేను నా భర్తగా చేసుకున్నాను. మీరు ఈనాడు నన్ను భార్యగా చేశారు. ఈ బంధం అను బంధం.... ఎన్నటికీ ఏనాడైనా విడిపోదు.... మీ కౌగిలి నా కొరకే ప్రత్యేకమయింది....' అని అంటూ ఆమె అతని ఒడిలో వాలిపోయింది.

వారిని చూసి సూర్యుడు సిగ్గుతో ఎర్రబటి క్రుంగుతున్నాడు.

* * *

'ఏమండీ! మీరు తెలుగు వారనుకుంటాను?'
పిలుపు విని వసంత్ తిరిగి చూసి—

'అవునండీ! అయినా మీరు ఎలా ఊహించారు?' ఆశ్చర్యంతో ఆమె అందానికి ముగ్ధుడవుతూ అన్నాడు వసంత్.

'ఇందాక మీరు నిద్రలో కలవరిస్తున్నారు ... నేను నిన్ను మరువగలనా, పల్లవీ!' అని....' కదులుతున్న ముంగురులను సవరించుకుంటూ అన్నది.

ఆమె మాటలకు సిగ్గుపడి చిరునవ్వు నవ్వాడు వసంత్.

ఆ నవ్వులకు పులకరించి పరవశించి పోయింది.

'మీరు నిజంగా అందంగా వున్నారండీ! మీ పేరు ఏమిటి? ఎక్కడికి వెళ్తున్నారు? ఏమి చేస్తున్నారు?'

చిరునవ్వుతో అడుగుతున్న ఆమెను ఆశ్చర్యంగా చూస్తూ, 'ఏమిటి ఈమె, అన్ని విషయాలు ఏకధాటిగా అడుగుతుంది?' లోలోన అనుకుంటూ పైకి చిరునవ్వు నవ్వుతూ 'నా పేరు వసంత్ అండీ, హైద్రాబాదుకు వెళ్తున్నాను. రామగోపాల్ కంపెనీకి క్రొత్త మేనేజర్‌గా వెళ్తున్నాను.' సమాధానంగా చెప్పాడు.

'అలాగా! అయితే, ఆ కంపెనీ ప్రస్తుతం మూసి వేసుందే....'

'అవును. కానీ ఇంకో కొన్ని రోజుల్లో మళ్ళీ ప్రారంభిస్తారట. అయినా మీకు ఆ సంగతెలా తెలుసండీ?' అంటూ ప్రశ్నించాడు వసంత్.

'నేను అతని కూతురునే కనుక.' అంటూ వసంత్‌ను ఆశ్చర్యంలో ముంచి వేసింది.

'వెరీ గ్లాడ్ టు మీట్ విత్ యు.... అవును. మీరు, మీ పేరు చెప్పనే లేదండీ!'

'మీరు అడగలేదు కదండీ!' అంటూ నవ్వింది.

'అవుననుకోండి. సారీ.... మీ పేరు తెలుసుకోవచ్చా?'

'వై నాట్, విత్ ప్లెజర్, మై నేమ్ ఈజ్ మిస్ వాసవి.' అంటూ తీయగా పలికింది.

'వెరీ స్వీట్ నేమ్.' అంటూ అభినందించాడు వసంత్.

'థాంక్స్.' అంటూ పులకరించింది వాసవి.

'మీరు ఎక్కడినుండి వస్తున్నారు వాసవిగారూ?'


అతను తన పేరును పలకడంతో, తన పేరు ఇంత మధురంగా ఉంటుందా?' అని ఆశ్చర్య పోయింది వాసవి.

'చెప్పారు కాదు సమాధానం?' అంటూ మళ్ళీ పలకరించాడు.

'ఆఁ.. నేను పూనా నుండి వస్తున్నాను.' అంటూ జవాబు చెప్పింది.

'అక్కడ మీ బంధువులున్నారా?'

'అబ్బే, ఎవరూ లేరండీ.... కాని మా ఫ్రెండ్ పెళ్ళికి వెళ్ళాము. నాతో వచ్చిన వారిని విడిచి, నాకు ఆ వాతావరణం సరిపోక పోవడంతో నేను ఒక్కర్తెను బయలు



దేరాను.' అంటూ 'పాపం, వారు ఎంత హైరాన పడుతున్నారో నా కొరకు !' అంటూ జాలిగా పలికింది.

'ఆఖరుకు యింటికి వస్తారు లెండి. అపుడు వారిని మీరు పెళ్ళి చేసుకొని సర్‌ప్రైజ్ చెయ్యొచ్చు !' అంటూ నవ్వాడు.

ఆ నవ్వుకు వాసవి హృదయం వెల్లివిరిసింది. ఓరగా చూస్తూ నిద్రాదేవి ఒడిలో వొరిగిపోయింది.

వసంత్ పల్లవి గూర్చి ఆలోచిస్తూ నిద్రాదేవి ఒడిలో ఒరిగిపోయాడు.

'ఏమండీ లేస్తారా, స్టేషన్ వస్తుంది.' అంటూ వాసవిని కదిపాడు వసంత్.

అతని పిలుపుతో తృళ్ళిపడి లేచి సిగ్గుతో కురులను వెనక్కు తోస్తూ చిరునవ్వుతో 'గుడ్ మార్నింగ్.... నేను మొఖం వాష్ చేసుకొని వస్తాను.' అంటూ టవల్, టాయ్ లెట్ సామాగ్రి అందుకొని బరువైన యవ్వన సంపదను కదిలిస్తూ టాయ్‌లెట్ రూమ్‌కు నడిచింది.

'ఇంకా కొన్ని క్షణాల్లో హైద్రాబాద్ చేరుతున్నాను. అక్కడ రామ్‌గోపాల్‌గారు ఏమంటారో, ఏమైనా ఈ జాబ్‌ను జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఈ అమ్మాయితో పరిచయం వల్ల తనకు శ్రమ కొంత తగ్గుతుంది. ఈమె ప్రవర్తన విచిత్రంగా ఉందే ! ఈమె ఎంత అందంగా ఉన్నా పల్లవితో సమానమా ? కాదు....పల్లవి ఎంత చల్లనిది !' అని లోలోన అనుకుంటూ పల్లవికి ఉత్తరం వ్రాస్తాను అనుకొని వ్రాయుట కుపక్రమించాడు.

వాసవి తన ప్రతిబింబాన్ని అద్దంలో చూసుకుంటూ — 'ఏమిటి, ఈనాడు యీ వింత అనుభూతి ! ఇంతవరకు వసంత్ లాంటి అందగాళ్ళు కనబడక పోవడమే కారణమా ?....అతన్ని చూస్తూ ఎన్ని జన్మలయినా అతనితోనే అతనినీడలోనే వుండాలని అనిపిస్తుంది. ఎందుకు ? ఎంత అందగాడు....అతను నవ్వుతూంటే, అతనితోనే నాలుగు కాలాల పాటు వుండి ఆ నవ్వునే చూస్తూ గడపాలని ఉంది. బహుశ యిది ప్రేమ ఏమో ! ఇన్ని రోజులు ప్రేమనే విషయం నా చెంతకే రాకపోవు. కాని ఈనాడు.... అబ్బా ! ఈ అనుభూతి, ఆనందం 'లవ్ ఈజ్ ఫస్ట్ సైట్' అన్నది ఎంత నిజం !' అని తలచుకుంటూ, మైమరిచి పోయి ఏదో ఆలోచిస్తూ తన పైననే నీళ్ల పోసుకుంటుంది. ఛాతీపై గుడ్డలన్నీ తడియడంతో తన పరధ్యానానికి సిగ్గు పడుతూ, మొఖం కడుక్కొని వెలుపలికి వెళ్ళింది.

వసంత్ 'ఏమండీ, తొందరగా తయారు కండీ !' అంటూ ఆమె పైకే ఒక్క క్షణం పాటు తదేకంగా చూసి, చూపులను త్రిప్పుకున్నాడు.

అతని చూపులు ఆమె తడచిన ప్రాంతంలో కొంచెం-కొంచెం కనబడుతున్న సంపులపై పడ్డాయని వాసవి తెలిసి కొని సిగ్గులో గుడ్డలు మార్చుటకు ప్రయత్నించింది. కాని బ్రాసరీ హుక్స్ పట్టక పోవడంతో ఆశ్చర్యంగా 'ఏమిటి....ఎన్నడూ లేనిది ఈ బ్రాసరీ పడుట లేదు. దీనికి కారణం ...ఏమిటి, యీ తనువు పులకరిస్తూ పెంపొందుతుంది ? వసంత్ పైన తన ధ్యాస యుండి ఏమో-ఏమో ఆలోచిస్తున్నందు వల్లనా ? ఛీ....' అనుకొని బ్రాసరీ లేకనే గుడ్డలు మార్చుకొని, పెట్టెలో సర్దుటలో లీనమైంది. కాని, ఆలోచనలన్నీ వసంత్ పైననే....

* * *

'మిష్టర్ వసంత్ ! నేనే....నిన్ను రావుగార్ని పంప మన్నాను. అయినా నిన్ను కొంత టెస్టు చెయ్యాలని అన్నాడు మా ఫ్రెండ్. ఇదుగో యీ ఫైల్స్ తీసుకో ! ఇవి రేపటిలోగా నీవు సరిగ్గా తప్పులు లేకుండా వ్రాయాలి. తరువాత నా ఫ్రెండ్ అంగీకరిస్తే నీకు ఈ జాబ్ ష్యూర్‌గా వస్తుంది. ఓ. కే....నీవు రేపు సాయంత్రం లేక మరునాడు మీ గ్రామానికి వెళ్ళి "ఐదు, ఆరు రోజులుండి' అన్నీ సరి చూసుకొని ఫస్ట్ వరకు డ్యూటీలో జాయిన్ కావాలి. నా కొరకు నా ఫ్రెండ్ ఎదురు చూస్తుంటాడు. అమ్మాయి వసంత్‌గారికి అన్నీ సక్రమంగా చూడు. విష్ యు గుడ్ లక్. ఆ ఫైల్స్‌సంగతి మరవొద్దు. బై బై' అంటూ వెళ్ళిపోయాడు రామ్‌గోపాల్.

'రండి వసంత్‌గారూ ! మీకు రూము చూపిస్తాను.' అంటూ దారి తీసింది వాసవి. ఆమెను అనుసరించాడు వసంత్.

'వసంత్‌గారూ ! స్నానం చేసి రండి. భోజనం చేద్దాం. అదిగో బాత్‌రూమ్ !' అంటూ చూపించి తను స్నానం చేయుటకు ప్రక్క బాత్‌రూమ్‌కు వెళ్ళింది వాసవి.

వాసవి స్నానం చేసొచ్చి తల వెంట్రుకలు తుడుస్తూ, 'ఏమండీ ! వసంత్‌గారు స్నానం అయిందా' అంటూ పిలిచింది. 'అయిందండీ' అంటూ వెలుపలికి వచ్చి, తన బాడీ అంతనగ్నంగా ఉండటంతో మళ్ళీ సిగ్గుతో లోనికివెళ్ళి తలుపు లాక్కున్నాడు.

వాసవి నవ్వుతూ ఆతని అంగసౌష్టవాన్ని గూర్చి పునః ఆలోచిస్తూ ఎదో-ఎదో ఊహిస్తూ డైనింగ్ టేబిల్‌పై కూర్చుంది.

అంతలో వసంత్ రాగానే భోజనం వడ్డించింది. తను వడ్డించుకుంది. వసంత్‌కు అమితమైన ఆకలి వుండటంవల్ల తింటున్నాడు. కాని వాసవి ఊహల్లో వసంత్ తలపులే ఆతని సౌందర్యమే తిరుగుతూంది ..

'ఎవరండీ ...' అంటూ బెడ్‌లైట్ వేసాడు వసంత్.

'నేనే నండీ....నిద్ర రావడం లేదు, అందుకని....' అర్ధ నగ్నమైన శరీరంతో నైట్‌డ్రస్‌లో వచ్చి అతని బెడ్ పైన కూర్చుంది వాసవి.

'ఏమిటండీ, ఇలా వచ్చారు? అయినా ఇంత రాత్రి మీకు నిద్ర రావడం లేదేమిటి? ఎవరన్నా చూస్తే ఏమన్నా అనుకుంటారు. ప్లీజ్ .... వెళ్ళండి!'

'ఐతే, ఎవరూ చూడకుంటే మంచిదా?....' చిలిపిగా కవ్విస్తూ చూసింది వాసవి.

'అబ్బే అది కాదండీ! మీ నాన్న వస్తే....' అవాక్కైపోయి అన్నాడు వసంత్.

'మా నాన్న ఇపుడు రారండీ, ఏ నాలుగు గంటలకో వస్తారు. పది గంటలకు లేస్తారు.' ఇంకా దగ్గరికి జరుగుతూ అంది వాసవి.

వసంత్ చేష్టలుడిగి చూస్తున్నాడు.

వాసవి లేచి తలుపు గొళ్ళెం వేసి, వసంత్ చెంతకు వచ్చి అతని చేయి అందుకుంది.

చటుక్కున తన చేయిని వెనక్కి లాగుకొని 'ప్లీజ్, వాసవిగారూ! దయచేసి వెళ్ళండి.' అంటూ ప్రాధేయంగా చూశాడు వసంత్.

'లేదు, నేను వెళ్ళను. మీ చూపులతో, అందంతో నన్ను కాల్చి చంపేస్తున్నారు. నేనేమి అవుతున్నానో నాకే తెలియుట లేదు. ప్లీజ్, అందుకోండి మధురామృతాలు, అందాల గతును దోచుకోండి. నేను ఆగలేను మీకు నా సర్వస్వాన్ని యివ్వడానికి సిద్ధంగా వున్నాను!' అమితమైన కోరికతో అంది వాసవి.

'కాని నేను సిద్ధంగా లేను. మీ నాన్న నా పైన ఒక విధమైన విశ్వాసంతో వెళ్ళాడు. ఆ విశ్వాసాన్ని వమ్ము చేయలేను.'

'ఊఁ.... మా నాన్నకు ఇది మామూలే! నేను ఇపుడు ఎవరిని పిలిచినా ఎందరో నా వద్దకు వస్తారు. నా కాళ్ళు కడుక్కొని శిరముపై పోసుకుంటారు. మా నాన్న ఒకవేళ వున్నా ఏమీ అనరు లెండి, కాలాన్ని వృధా చేయరాదు. ప్లీజ్....' అంటూ అతని చేయి అందుకొని తన ఎదపై పెట్టి నైట్‌గౌన్ విడిచింది.

'ఛీ....సభ్యతనేది తెలియదా?' అంటూ చేయిని వెనక్కు తీసుకొని పోటోయాడు వసంత్.


[సశేషం]

Reliance

Phone :
P. P. 34350

# WET GRINDERS

IDEAL MACHINES,
FOR
HOMES - HOTELS - HOSTELS



*MFRS :—*

**Reliance Industries**

417, Patel Road : : COIMBTORE 641 009